
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

శుక్రవారం 17 జనవరి 2025

పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

జిల్లా గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ వాసం ప్రసాద్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

జగిత్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నామని జిల్లా గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ వాసం ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయిందని, మరో రెండు రోజుల్లో పూర్తి నివేదిక అందు తుందన్నారు. 'ఆంధ్రజ్యోతి' పాఠకులతో పలు విషయాలను పంచుకున్నారు.

ఆంధ్రజ్యోతి : ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ ఎంత వరకు వచ్చింది ?

అధికారి : ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసు కుంది. ఇప్పటివరకు గ్రామాల్లో సర్వే పూర్తయింది. త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తవుతుంది.

ఆంధ్రజ్యోతి : లబ్ధిదారుల ఎంపిక ఎలా చేపడుతారు ?

అధికారి : లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన పూర్తయినందున అర్హుల ను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గ్రామ సభల్లో ఎంపిక చేస్తాము.

ఆంధ్రజ్యోతి : దరఖాస్తు ఫారాలలో దొర్లిన తప్పులను సవరిస్తున్నారా ?

అధికారి : దరఖాస్తు ఫారాలు, పేర్లు ఒకరివి ఉండి, ఆధార్ కార్డు, నెంబర్ తప్పు పడితే వాటిని సవరించడానికి ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. మండలంలో నివాసం ఉన్నవారు ఆ మండ లంలో ఏ ఊరిలో స్థలం ఉన్నా ఇందిరమ్మ ఇంటి ని ర్మాణం చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

పశువైద్య ఉపకేంద్రం తనిఖీ



పశువైద్యకేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లాపశువైద్యాధికారి మనోహర్

జగిత్యాలరూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలరూరల్ మండ లంలోని పొలాస పశువైద్య ఉపకేంద్రాన్ని గురువారం జిల్లా పశువైద్యశాఖ అ ధికారి ఎస్. ఎల్ మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. పశు వైద్య కేంద్రంలో శుభ్ర తపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ ఆఫీసర్ పూర్ణ చందర్, ఆఫీసస బార్డినేట్ అనిత, ఎనిమిరేటర్ వెంకటరమణ పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

పెగడపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ పెగడపల్లి మండల కేంద్రంలో గురు వారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యం లో ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం మాట్లాడుతూ ప్రపంచంలో 70 శాతం పసుపు పంట తెలంగాణా రాష్ట్రం నుంచే ఉత్పత్తి అవుతుందని, అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వెనుక ఎంపీ అర్వింద్ కృషి ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, శేరు అంజన్న, నరేందర్ ఉన్నారు.

మందుల కొరత లేకుండా..



జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిల్వల పరిశీలనకు కమిటీ
- మెడికల్ దోపిడీకి అడ్డుకట్ట
- కమిటీల్లో ముగ్గురు సభ్యులు
- అవసరాలకు అనుగుణంగా సరఫరా

జగిత్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందించడంతో పాటు మందుల కొరత లేకుండా అవసరమైన పకడ్బందీ చర్యలు తీసుకోవడంపై సర్కారు దృష్టి సారించింది. మందుల సరఫరాలో జరిగే అవకతవకలు అరికట్టడం, అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచడం, ప్రైవేటు మెడికల్ షాపుల్లో మందులు కొనే అవసరం లేకుండా చేయడంతో పాటు మందులకొరత రాకుండా ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెంచనుంది.

పలు చోట్ల మందుల కొరత...

జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రితో పాటు మెడికల్ కళాశాలకు అనుబంధంగా మాతా శిశు కేంద్రం పనిచేస్తున్నాయి. వీటితో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఒక ఏరియా ఆసుపత్రి, మూడు సీహెచ్‌సీలు, 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 151 సబ్ సెంటర్లు, 24 గంటలు పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొమ్మిది, 71 పల్లెదవాఖానలు, ఐదు యూపీహెచ్‌సీలు, ఐదు బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఉచితంగా మందులు సరఫరా చేసేందుకు ప్రతీఏటా బడ్జెట్‌లో కోట్ల రూపాయలు కేటాయిస్తారు. ఇందులో భాగంగా పలు ప్రధాన కేంద్రాల్లో మందుల నిల్వ, సరఫరా కోసం సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్‌ను ఏర్పాటు చేస్తా రు. దీని ద్వారా 128 రకాల మందులు, కాంబినేషన్‌లో 368 రకాలు ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ఇలా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు, వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి కేంద్రాల్లోని సీహెచ్‌సీలు, జిల్లావ్యాప్తంగా ఉన్న పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేస్తారు. అక్కడి నుంచి సబ్‌సెంటర్లు, గ్రామాల్లోని ఏఎన్ఎం ద్వారా రోగులకు పలు కంపెనీలకు చెందిన మందులు సరఫరా అవుతున్నాయి. అయితే కొన్నిచోట్ల తక్కువ వినియోగం, మరికొన్నిచోట్ల రోగుల సంఖ్య ఎక్కువగా ఉండి సరఫరా చేసిన మందులు త్వరగా అయిపోవడంతో పలుచోట్ల మందులు లేవనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

కమిటీతో కట్టడి...

జిల్లాకు సరఫరా అవుతున్న మందులు అవసరమైన చోటుకు సరఫరా చేయడం, రోగుల నుంచి మందుల కొరతపై ఫిర్యాదులు రాకుండా చూసేందుకు ప్రభుత్వం కొత్త ఆలోచన చేసింది. జనరల్ ఆసుపత్రి నుంచి సూపరింటెండెంట్, సీహెచ్‌సీల నుంచి సీహెచ్‌వో, పీహెచ్‌సీలకు బాధ్యులుగా జిల్లా వైద్యాధికారి మొత్తం ముగ్గురితో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. వీరు ప్రతీరోజు సమావేశం కావడం, మందుల నిల్వలను తనిఖీ చేసి అవసరం ఉన్న చోటుకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

(తరువాయి8లో)

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా తాటిపర్తి విజయలక్ష్మి



సునితా రావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న విజయలక్ష్మి

జగిత్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్ మరోమారు నియామకం అయ్యారు. గురువారం హైద్రాబాద్ లోని గాంధీ భవన్‌లో రాష్ట్ర మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునితారావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అఖిల భారత మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబాజీ ఆదేశాల మేరకు విజయలక్ష్మీ దేవేందర్‌ను రెండోసారి జగిత్యాల కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ దేవేందర్ వెన్నంటి ఉంటూ సహ కరిస్తున్న మంత్రులు శ్రీధర్ బా బు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కోరుట్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు. విజయలక్ష్మీ నియామకం పట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా గంగాధర్‌తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సన్నాహక ప్రదర్శన సభను విజయవంతం చేయాలి

రాయికల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఈ నెల 24న నిర్వహించనున్న సన్నాహక ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప క అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేల గొంతులు, లక్ష డప్పులతో హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ రానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భోనగిరి కిషన్, జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేంద్, నియోజకవర్గ ఇన్‌చార్జి పోడేటి సునీల్, మండల అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధికార ప్రతినిధి సురేష్, మాజీ ఉప సర్పంచ్ బాపురపు నర్సయ్య, సీనియర్ నాయకులు రాజేష్, ఉద్యోగ సంఘం నాయకులు చిన్నయ్య, మాదిగ సంఘం నాయకులు రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం పెంపొందుతుంది



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

- ఎస్పీ అశోక్ కుమార్
- ఘనంగా ప్రారంభమైన పోలీస్ వార్షిక క్రీడలు
- పోటీలను ప్రారంభించిన ఎస్పీ

8

క్షేత్రస్థాయిలో రేషన్ కార్డుల సర్వే జరపాలి

- డీఆర్‌డీవో పీడీ రఘువరన్

8



వెల్లుల్లలోని నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న పీడీ రఘువరన్

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



మల్యాలలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


మల్యాల, జనవరి 16(ఆంధ్రజ్యోతి): తోటి సభ్యుడు అనే జ్ఞానం లేకుండా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పట్ల హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహరించిన తీరు సరికాదని పేర్కొంటూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో మల్యాలలో గురువారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో శనిగారపు తిరుపతి, ఆనందరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, కట్కం వినయ్, లక్ష్మణాచారి, శ్రీకోటి శ్రీకాంత్, వంశీధర్, ప్రతాప్, హరినాథ్, రామాంజనేయులు, అరున్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలను ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి మల్యాలలో విలేఖరులతో మాట్లాడారు. రవిశంకర్ గత ఎన్నికల్లో ఓడిపోయింది ఎందుకో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అనవసరపు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ముత్యం శంకర్, ఆనందరెడ్డి, ప్రసాద్, రాజేశ్వర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, హరినాథ్ ఉన్నారు

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్



పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

పెగడపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ పేర్కొ న్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిష్టర్, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించారు. ప్రభుత్వాసుపత్రుల వైద్య సేవల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వైద్య సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ గవర్నమెంట్ దవాఖానాల పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా పని చేయాలన్నారు. చిన్న పిల్లల టీకాల కార్యక్రమం క్రమం తప్పకుండా ని ర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా డిఐఓ డాక్టర్ శ్రీనివాస్, డీపీవో రవీందర్, పీహెచ్‌సీ డాక్టర్ నరేష్, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి ఉన్నారు.

ఆరోగ్య మందిర్‌లో మందులను అందుబాటులో ఉంచాలి

- జిల్లా మాతా శిశు సంక్షేమ అధికారి జైపాల్‌రెడ్డి

కొడిమ్యాల, జనవరి 16(ఆంధ్రజ్యోతి) : ఆయుష్మా న్ ఆరోగ్య మందిర్‌లో ప్రజలకు 105 రకాల మందు లను అందుబాటులో ఉంచాలని జిల్లా మాతా శిశు సంక్షేమ అధికారి జైపాల్‌రెడ్డి అన్నారు. ఈ నెల 24న జాతీయ క్వాలిటీ అస్యూరెన్స్ ఢిల్లీ టీం పూడూర్‌కు వ స్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని పూడూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మం దిర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మా తా శిశు సంక్షేమ అధికారి మాట్లాడుతూ ల్యాబ్‌లో ఏ ఏ పరీక్షలు అందుబాటులో ఉన్నవి, ప్రతి రోజు టీ హ బ్‌కు పరీక్షల కోసం ఎన్ని శాంపిల్‌ను పంపిస్తున్నారో నని అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీ నుంచి వచ్చే టీం వారికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ రికార్డులను అం దుబాటులో ఉంచాలని ఆదేశించారు. సిబ్బంది ప్రజ లకు ఆరోగ్య విషయంలో తీసుకోవాలిసిన పలు సల హాలను, సూచనలను అందించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు పరమేశ్వరీ, నరేష్, సీహెచ్‌వో రా జశేఖర్, హెచ్.ఎస్ శ్యాం, క్వాలిటీ మేనేజర్ నాగరాజు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

గోదావరిలోకి నీటి విడుదల గొప్ప నిర్ణయం

- పంటల సాగు చేసేందుకు రైతులకు ఢోకా లేదు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్



దమ్మన్నపేట వద్ద గోదావరి నది లిఫ్టును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

ధర్మపురి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గోదావరిలోకి నీరు విడుదల అనేది గొప్ప నిర్ణయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని దమ్మన్నపేట వద్ద గోదావరి నదిలోకి ఎస్సారెస్పీ నీటి విడుదల చేసినందుకు గురువారం ఆయన నదీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్రపటాలకు రైతులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పంట పొలాలకు నీరందించే గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆయన ప్రారం భించారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కు మార్ మాట్లాడుతూ నదిలో నీరు లేక పంటల సాగుకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని రైతులు తన దృష్టికి తెచ్చా రన్నారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి గోదావరిలోకి ఒక టీఎంసీ నీరు విడుదల చేయాలని వినతి పత్రాన్ని ఇచ్చానన్నారు. వెంటనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి నీరు విడుదల గురించి చర్చించారని తెలిపారు. ఒక దశలో నీ టి విడుదల కష్టం అని చెప్పినా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇరి గేషన్ శాఖ అధికారులతో ఏ పద్ధతిలో నీరు విడుదల చేస్తే జగిత్యాల, ధర్మపురి ప్రాం తాలకు నీరు అందుతుందో తన అనుభవం ద్వారా వివ రించారన్నారు. దీంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒప్పుకొని జగ్గసాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని అధి కారులను ఆదేశించడంతో వెంటనే నీటిని విడుదల చేశా రన్నారు. రైతులు అధైర్య పడవద్దని పంట సాగు కోసం ఎలాంటి ఢోకా లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ స భ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, జక్కు ర వీందర్, దమ్మన్నపేట మాజీ ఎంపీటీసీ తోడేటి గంగాధ ర్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల ల క్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, యువ జన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అప్పం తిరుపతి, జక్కు ల తిరుపతి, అరికిల్ల సతీష్, ముత్యాల గంగాధర్, గొల్లపెల్లి సత్తయ్యగౌడ్, జంగిలి ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

జగిత్యాల మున్సిపాలిటీలోకి నూకపల్లి అర్బన్ కాలనీ

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని 4500 మంది పేదలకు నిర్మించిన నూకపల్లి అర్బన్ హౌజింగ్ కాలనీని త్వరలో జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని 6, 7, 8 వార్డులలో రూ.కోటి 5 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ కాలనీని జగిత్యాల మున్సిపల్‌లో కలిపే ప్రక్రియ తుది దశలో ఉందని, గవర్నర్ సంతకం అయిపోయిందని, గెజిట్ రాగానే మున్సిపల్‌లో కలిపివేస్తామన్నారు. పట్టణంలో ఒక్కో వార్డులో ఇప్పటికే రూ.కోటికి పైగా నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలు ఇళ్ల నిర్మాణం చేపట్టే ముందు లే అవుట్ ప్రకారం చేయాలన్నారు. అమృత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ మంచినీరు అందజేయడం కోసం పనులు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా మంచి కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు కొలగాని ప్రేమలత, పల్లెపు రేణుక, మల్లవ్వ, పంబాల రాము కుమార్, కూతురు రాజేష్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, నాయకులు పల్లెపు మొగిలి, తిరుమలయ్య పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

ఎమ్మెల్యేకు ఆర్యవైశ్య సంఘం మద్దతు

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో ప్రవర్తించిన తీరును జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కిరాణ వర్తక సంఘం సభ్యులు, ఎఫ్‌ఎంసీజీ సభ్యులు ఖండించారు. గురువారం ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఆయనను కలిసి మద్దతు పలికారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ సౌమ్యుడిగా పేరుగాంచిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్ల కౌశిక్ రెడ్డి అనుసరించిన తీరు సరి కాదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసినవారిలో ఉన్నారు.

కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మంగళవారం కోర్టు మంజూరు చేసిన బెయిల్‌కు సంబంధించి గురువారం కరీంనగర్ కోర్టుకు హాజరై పూచికత్తులను సమర్పించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 12న జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజీవ్ కుమార్‌తో గొడవకు సంబంధించి కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రెండు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. రెండు కేసుల్లో అతడిని సోమవారం రాత్రి అరెస్టు చూపిన పోలీసులు మంగళవారం ఉదయం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా షరతులతో కూడిన బెయిలు మంజూరు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం కౌశిక్‌రెడ్డి నలుగురు వ్యక్తులను పూచీకత్తులుగా కోర్టుకు సమర్పించగా కోర్టు స్వీకరించింది.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో 9 మందికి జరిమానా

శంకరపట్నం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలంలో 9మందికి డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమానా విధించినట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు. ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన తొమ్మిది మందిని హుజూరాబాద్ కోర్టులో గురువారం హాజరుపరిచారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఈశ్వరయ్య తొమ్మిది మందికి రూ.11వేల జరిమానా విధించారు. ఎస్ఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

పోస్టల్ వ్యవస్థలో కీలకం

పిన్‌కోడ్



- బట్వాడాను సులభతరం చేసేందుకు రూపకల్పన
- ఈ నెల 21 వరకు పిన్‌కోడ్ వీక్

పోస్టల్ వ్యవస్థలో కీలకమైనది పిన్‌కోడ్.. ఏదైనా ఉత్తరం కాని, పార్సల్ కాని సంబంధిత చిరునామాకు వెళ్లాలంటే ఆ ప్రాంతం పిన్‌కోడ్ ఉండాల్సిందే.. ప్రస్తుతం ఈ కామర్స్‌లోనూ పిన్‌కోడ్ కీలక పాత్ర వహిస్తోంది. ఆయా సంస్థలు పిన్‌కోడ్ ఎంటర్ చేసిన తర్వాతనే ఆ ప్రాంతంలో వస్తువుల డెలివరీ సౌకర్యం ఉందా.. లేదా అనే విషయం తెలుపుతాయి. భారతీయ తపాల శాఖ ప్రతి సంవత్సరం జనవరి 15 నుంచి 21 వరకు పిన్‌కోడ్ వీక్‌ను నిర్వహిస్తోంది.. ఈ నేపథ్యంలో పిన్‌కోడ్ గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..

భగత్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): భారతీయ తపాలా శాఖ బట్వాడా సులభతరం చేసేందుకు పిన్‌కోడ్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. భారతీయ తపాలా శాఖ ఉపయోగించే పోస్టల్ కోడ్ సిస్టమ్‌లో పిన్‌కోడ్ ఆరు అంకెలను సూచిస్తున్నది. 1972 ఆగస్టు 15వ తేదీన భారతీయ తపాలా శాఖ అదనపు కార్యదర్శి శ్రీరామ్ భికాజీ వేలంకర్ పిన్‌కోడ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. తప్పుడు చిరునామాలు, సారూప్య స్థలాల పేర్లు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రజలు ఉపయోగించే భాషలపై ఉన్న గందరగోళాన్ని తొలగించేందుకు పిన్‌కోడ్‌ను రూపొందించారు. దీంతో మాన్యువల్ సార్టింగ్, డెలివరీ సులభతరమైంది.

డెలివరీ వ్యవస్థ

ప్రతి పిన్ డెలివరీ చేయాల్సిన పోస్ట్ ఆఫీస్‌కు మ్యాప్ చేసి ఉండడంతో డెలివరీ చేయడం సులభతరమైంది. పిన్‌కోడ్‌లో మొదట ప్రధాన తపాలా కార్యాలయం, తర్వాత సబ్ పోస్టాఫీస్, తర్వాత బ్రాంచి పోస్టాఫీస్‌ల నంబర్ల ద్వారా బట్వాడాలో సమస్యలు పరిష్కారమయ్యాయి.

పిన్ నిర్మాణం

భారతీయ తపాలా వ్యవస్థలో పోస్టల్ జోన్, సబ్‌జోన్, సార్టింగ్ జిల్లా, పోస్ట్ ఆఫీస్‌లను సూచించే విధంగా పిన్‌కోడ్ నిర్మాణాన్ని చేశారు. మొదటి అంకె పోస్టల్ జోన్‌ను, రెండో అంకె సబ్‌జోన్‌ను, మూడవ అంకె సార్టింగ్ జిల్లాను, తర్వాత మూడెంకలు పోస్ట్ ఆఫీస్ చిరునామాను సూచించే విధంగా పిన్‌కోడ్‌లను రూపొందించారు.

ఉమ్మడి జిల్లాలో..

ఉమ్మడి కరీంనగర్‌లో జిల్లాలో తపాలా శాఖ రెండు డివిజన్‌లుగా విస్తరించి ఉన్నది. కరీంనగర్, పెద్దపల్లి డివిజన్లుగా ఉన్నాయి. కరీంనగర్ డివిజన్‌లో కరీంనగర్, జగిత్యాలలలో రెండు తపాలా ప్రధాన కార్యాలయాలు ఉండగా, కరీంనగర్ పిన్‌కోడ్ 505 001 నుంచి పిన్‌కోడ్ వ్యవస్థ మొదలయింది. కరీంనగర్‌లో 52 సబ్ పోస్టాఫీసుల్లో 48 పిన్‌కోడ్‌లు ఉన్న పోస్టాఫీసులు ఉన్నాయి. మిగతా ఆరు టౌన్ సబ్ పోస్టాఫీసులు కరీంనగర్ పట్టణంలో-4, జగిత్యాలలో-1, సిరిసిల్లలో-1 పోస్టా ఫీసులు ఉన్నాయి. కరీంనగర్ డివిజన్ వ్యాప్తంగా 389 బ్రాంచి పోస్టాఫీసులు ఉన్నాయి. బ్రాంచి పోస్టాఫీసుల్లో సబ్‌పోస్టాఫీసుకు అనుసంధానమైన పిన్‌కోడ్ ద్వారానే బ్రాంచి పోస్టాఫీసుల్లో ఉత్తరాలు బట్వాడా చేస్తున్నారు. పెద్దపల్లిలో డివిజన్‌లో పెద్దపల్లి, హుజూరాబాద్ ప్రధాన తపాలా కార్యాలయాలుకాగా, 40 సబ్ పోస్టాఫీసులకు నాలుగు టౌన్ సబ్‌పోస్టాఫీసులు ఉన్నాయి. ఇందులో పెద్దపల్లి-2, గోదావరిఖని-1, హుజూరాబాద్-1 టౌన్ పోస్టాఫీసులు ఉన్నాయి. బ్రాంచి పోస్టాఫీసులు 260 ఉన్నాయి. పెద్దపల్లి డివిజన్ వ్యాప్తంగా 36 సబ్ పోస్టాఫీసులకు పిన్‌కోడ్ వ్యవస్థ ఉంది. వీటి కిందున్న 260 బ్రాంచి పోస్టాఫీసులకు ఉత్తరాలను బట్వాడా చేస్తున్నారు. తపాలాశాఖ పూర్తిగా ఉత్తరాల బట్వాడాతోపాటు, తపాలా కార్యకలాపాలన్నీ పిన్‌కోడ్ వ్యవస్థ ద్వారానే చేపడుతున్నది.

అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ



సాక్షులను విచారిస్తున్న ఏసీపీ శుభం ప్రకాష్ నాగ్రోలు

గన్నేరువరం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో బుధవారం నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపై గురువారం కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ నాగ్రోలు విచారణ చేపట్టారు. మండలంలోని సాంబయపల్లి గ్రామానికి చెందిన గడ్డం మహేందర్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన తన స్నేహితులు అనిల్‌రెడ్డి, అనంతరెడ్డి, తిరుపతిరెడ్డి కలిసి కారులో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ మంగళవారం రాత్రి మైలారంలోని ఎస్సీ కాలనీ నుండి వెళుతున్నారు. ఆ సమయంలో కాలనీవాసులు కారును ఆపి వారిని మందలించారు. దీంతో కోపంతో మద్యం మత్తులో మహేందర్‌రెడ్డి అతడి స్నేహితులు కాలనీవాసులను కులం పేరుతో దూషించి బండరాయిలతో దాడి చేశారు. కాలనీవాసులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వీరంగం సృష్టించిన యువకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్సీ కాలనీకి చెందిన జక్కనపల్లి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గురువారం ఏసీపీ మైలారం గ్రామంలో సాక్షులను విచారించి వాంగ్మూలం తీసుకున్నారు. ఏసీపీ వెంట స్థానిక ఎస్ఐ తాండ్ర నరేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

ఎలిగేడు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపల్లిలో జరిగిన చోరీ కేసును జూలపల్లి పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. గత ఏడాది డిసెంబరు 27న ఉదయం 11గంటల సమయంలో అట్టేపల్లి లక్ష్మి(70)అనే వృద్ధురాలిని కొట్టి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును దొంగిలించారు. గాయాలపాలైన వృద్ధురాలు అపస్మారక స్థితిలో ఉండడంతో స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధురాలు రెండురోజుల తరువాత మృతిచెందింది. దీంతో పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. చివరకు స్థానికులే దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చి కొత్తిరెడ్డి వేమరెడ్డి, గందం రవి, మడిగే అఖిలసాయి, గ్యాజంగి లక్ష్మణ్‌లను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో కేసు ఛేదించిన ఎస్సై నరేష్‌కుమార్, ఏఎస్సై తిరుపతి, హెచ్‌సీ శాంతయ్య, పీసీ స్వామిలను ఉన్నతాధికారులు అభినందించారు.

ప్రైవేటు ఉపాధ్యాయుడి ఆత్మహత్య

మల్లాపూర్, జనవరి, 16 (ఆంధ్రజ్యోతి): మల్లాపూర్ మండల కేంద్రం శివారులో ప్రైవేటు ఉపాధ్యాయుడు గురువారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కేరళ రాష్ట్రం అల్లాపి జిల్లా కొట్టనాడు మండలంలోని తగ్గిడి గ్రామానికి చెందిన శరదమందిరం రాజేష్(52)కు 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఉపాధి కోసం ఆరేళ్ల క్రితం మండలంలోని కొత్తదాంరాజు పల్లికి వచ్చి ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఏళ్లు గడిచినా పిల్లలు పుట్టకపోవడంతో భార్య గొడవ పెట్టుకుని పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఒంటరిగా ఉన్న రాజేష్ మనస్తాపానికి గురై మల్లాపూర్ మండల కేంద్రం శివారులోని దుబ్బగుట్ట ప్రాంతంలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడిగా గుర్తించి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

బైక్ ఢీకొని వృద్ధురాలి మృతి

మంథని, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మంథని మున్సిపల్ పరిధిలోని పాతపెట్రోల్ పంప్ చౌరస్తా సమీపంలో బైక్ ఢీకొని మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన తాటి కమల(63) గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు కమల కూరగాయల కోసం మంథనికి వచ్చి తిరిగి సూరయ్యపల్లికి నడిచి వెళ్తుండగా రంజిత్ అనే యువకుడు బైక్‌పై వస్తూ ఆమెను వెనుక నుంచి ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపు తప్పి యువకుడు



సంజయ్(ఫైల్)

ధర్మారం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): బైక్ అదుపు తప్పి యువకుడు మృతిచెందిన ఘటన ధర్మారం మండలంలో జరిగింది. ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన నెరువట్ల సంజయ్(23) వ్యక్తిగత పనిమీద ధర్మారం వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో కటికెనపల్లి గ్రామశివారులో బైక్ అదుపు తప్పి సంజయ్ కిందపడ్డాడు. రోడ్డుపై పడడంతో యువకుడి తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. సంజయ్ తండ్రి నెరువట్ల రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

సౌదీ బాధితుడి సమస్యపై స్పందించిన సీఎంవో

జగిత్యాల అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలో చిక్కుకున్న జగిత్యాల పట్టణానికి చెందిన కుక్కల భీమయ్యను భారతదేశానికి రప్పించాలని అతని భార్య గంగలక్ష్మి మెయిల్ ద్వారా ముఖ్యమంత్రికి చేసిన విజ్ఞప్తికి గురువారం ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించింది. సాధారణ పరిపాలనా శాఖ ప్రవాసీ భారతీయుల విభాగం కార్యదర్శి రఘునందన్‌రావు ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల శాఖకు సౌదీ అరేబియాలోని భారత రాయబారికి సమాచారం పంపారు. భీమయ్య కుమారుని శస్త్ర చికిత్స కోసం భీమయ్య ఎముక మూలుగ అవసరం కావడంతో భీమయ్య అత్యవసరంగా భారతదేశానికి రావాల్సి ఉంది. ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఎక్స్‌లో చేసిన విజ్ఞప్తికి స్పందించిన సౌదీలోని సామాజిక సేవకులు గాజుల నరేష్ ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు.

విధులకు ఆటంకం కలిగించిన ఒకరి అరెస్ట్

తంగళ్లపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పోలీసు విధులకు ఆటంకం కలిగించిన తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె గ్రామానికి చెందిన గుండి ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రాంమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీన రాత్రి గుండి ప్రశాంత్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ వద్ద బహిరంగంగా మద్యం సేవిస్తున్నాడు. విధుల్లో భాగంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు ప్రశాంత్‌ను వివరాలు అడగగా దురుసుగా ప్రవర్తిస్తూ పోలీసులను నెట్టివేసి విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ ప్రశాంత్ ఫిర్యాదు మేరకు గుండి ప్రశాంత్‌ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూలవాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వట్టిమల్ల గ్రామానికి చెందిన బాణాల రమేష్ తన ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని కోనరావుపేట పోలీస్‌స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు.

లోన్ డబ్బులు కట్టాలన్నందుకు..

బ్యాంక్ ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- కేసు నమోదు చేసిన పోలీసులు

ధర్మపురి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్ ఎదుట సోమ మల్లేశం అనే వ్యక్తి పెట్రోల్ పోసుకుని గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బుగ్గారం మండలంలోని మద్దునూర్ గ్రామానికి చెందిన మల్లేశం తండ్రి సోమ రాజమల్లయ్య గతంలో తన భూమి తాకట్టు పెట్టి బ్యాంక్ నుంచి మార్టిగేజ్ లోన్ తీసుకున్నాడు. రెండేళ్ల వరకు బ్యాంక్ ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టిన రాజమల్లయ్య అనంతరం మృతి చెందాడు. తరువాత బ్యాంక్‌కు భూమి తాకట్టు పడి ఉండగానే మల్లేశం తన తల్లి, భార్య, తన పేరట ఇటీవల విరాసత్ చేయించాడు. బ్యాంక్ ఇన్‌స్టాల్‌మెంట్స్ పెండింగ్‌లో ఉన్నాయని మల్లేష్‌కు బ్యాంక్ అధికారులు సమాచారం అందించారు. బ్యాంక్ లోన్ కడుతానని చెప్పి అప్పటి నుంచి మల్లేష్ తప్పించుకుంటున్నాడు. ఇటీవల తన తల్లి బ్యాంక్ అకౌంట్‌లో ధాన్యం విక్రయించగా వచ్చిన డబ్బులు జమయ్యాయి. తన తల్లిని తీసుకుని బ్యాంక్ వచ్చి డబ్బులు డ్రా చేస్తుండగా అధికారులు లోన్ విషయం మాట్లాడారు. దీంతో బ్యాంక్ అధికారులు, మల్లేష్ మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. దీంతో ఆగ్రహించిన సోమ మల్లేశం పెట్రోల్ ఒంటిపై పోసుకునేందుకు ప్రయత్నం చేయగా బ్యాంక్ అధికారులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి సముదాయించారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తన తల్లి పేరట బ్యాంక్‌లో ఉన్న సుమారు 3 లక్షల వరకు డబ్బులు లోన్ కింద కట్ చేసి లోన్ క్లియర్ చేశారు. దీంతో మల్లేశం ఆగ్రహం వ్యక్తం చేసి బ్యాంక్ అద్దాలు పగుల గొట్టడంతో పాటు గొడవకు దిగారు. దీంతో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మల్లేశం గతంలో భార్యను చంపి జైలుకు వెళ్లి వచ్చినట్లు కేసు కూడా ఉంది.



ఆత్మహత్యాయత్నం చేసిన సోమ మల్లేశం

శతాధిక వృద్ధురాలు మృతి



శ్రీపల్లి గంగమ్మ

కోరుట్లరూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు శ్రీపల్లి గంగమ్మ (109) బుధవారం రాత్రి మృతి చెందింది. గంగమ్మ వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన ట్లు బంధువులు తెలిపారు. గంగమ్మ భర్త భూమయ్య 20 ఏళ్ల క్రితం మృతి చెందాడు. గంగమ్మ గ్రామంలో తన ఇంట్లో నివాసం ఉంటోంది. గంగమ్మకు ముగ్గురు కొడుకులు, ఐదుగురు కూతుళ్లున్నారు. గంగమ్మ అంత్య క్రియలు గ్రామంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్థులు నిర్వహించారు.

మోటార్‌సైకిళ్ల దొంగ అరెస్టు

- మూడు బైక్‌లు స్వాధీనం
- వెల్లడించిన పెద్దపల్లి ఏసీపీ కృష్ణ



ఎస్సై శ్రావణ్‌కు రివార్డు అందజేస్తున్న ఏసీపీ కృష్ణ

సుల్తానాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాల దొంగను సుల్తానాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి మూడు మోటార్‌సైకిళ్ల స్వాధీనం చేసుకున్నారు. సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ వివరాలను వెల్లడించారు. సుల్తానాబాద్ ఇందిరానగర్‌కు చెందిన ఎండీ ముబాషీర్, సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కాల్వ రాహుల్, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన పిక్కల రాములు తమ బైక్‌లు చోరీకి గురైనట్టు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీలపై సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, పోలీసు బృందం దర్యాప్తు చేస్తున్న సందర్భంలో పాత నేరస్థుడు అల్లీపూర్ గ్రామానికి చెందిన బాలసాని అజయ్‌పై అనుమానం వచ్చింది. అతడి ఇంటిని తనిఖీ చేయగా ఇంట్లో మూడు ద్విచక్ర వాహనాలు లభ్యమయ్యాయి. బాలసాని అజయ్ గతంలో ఇలాగే దొంగతనాల కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు. ఆదాయం సరిపోక బైక్‌ల చోరీకి పాల్పడుతున్నాడని, దొంగిలించిన బైక్‌లను అమ్మే ప్రయత్నంలో ఉండగా గురువారం పోలీసులు అతడిని పట్టుకుని మూడు బైక్‌లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారని ఏసీపీ తెలిపారు. బైక్ దొంగను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ శ్రావణ్‌కు ఏసీపీ రివార్డు అందజేశారు. ఈ సమావేశంలో సీఐ సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

సుల్తానాబాద్ , జనవరి 16: (ఆంధ్రజ్యోతి): ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామానికి చెందిన డోకే అజయ్ (20) అనే యువకుడు సుల్తానాబాద్ పట్టణంలోని అశోక్‌నగర్‌లోని తమ బంధువుల వద్దకు వచ్చాడు. తిరిగి మానకొండూరు మండలంలో ఉన్న మరికొందరు బంధువులను కలిసేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బుధవారం ఉదయం ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్ని మొదట కరీంనగర్, ఆ తర్వాత గురువారం ఉదయం ఎంజీఎం వరంగల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

ధాన్యం చోరీ నిందితుల అరెస్ట్

- 40 క్వింటాళ్ల ధాన్యం, 40 వేల నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

గంభీరావుపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలంలో ఇటీవల ధాన్యం చోరీ చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు సీఐ శ్రీనివాస్‌గౌడ్ గురువారం తెలిపారు. వారి నుంచి 40 క్వింటాళ్ల ధాన్యం, 40 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌గౌడ్ వివరాలను వెల్లడించారు. మండలంలోని నర్మాల, మల్లారెడ్డిపేట గ్రామాల్లో ఇటీవల ఆరబెట్టిన 40 క్వింటాళ్ల ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. మల్లారెడ్డిపేట కమాన్ వద్ద పోలీసులు గురువారం సోదాలు నిర్వహిస్తుండగా, బీంగల్, ఘన్‌పూర్‌కు చెందిన రాజేశ్వర్, పర్శరాములు అనే వ్యక్తులు ధాన్యాన్ని వాహనాల్లో తీసుకెళుతూ పట్టుబడ్డారు. వీరిద్దరు ఈ ప్రాంతంలో రోజూ ఉల్లిగడ్డల వ్యాపారం చేస్తూ ఆరబెట్టిన ధాన్యాన్ని దొంగిలించారు. దొంగిలించిన ధాన్యాన్ని అమ్మేందుకు రెండు వ్యాన్లలో తరలిస్తుండగా, మల్లారెడ్డిపేట కమాన్ వద్ద పట్టుకున్నామని సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. 40 క్వింటాళ్ల ధాన్యం, 40 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

- **వీర్నపల్లిలో ఒకరు..**

వీర్నపల్లి మండలంలో ఇటీవల ధాన్యాన్ని దొంగిలించిన గంభీరావుపేట మండలం దమ్మన్నపేటకు చెందిన స్వామిని అరెస్ట్ చేశామని సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. స్వామి నుంచి 7 బస్తాల ధాన్యాన్ని, స్టార్టర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించి, ధాన్యం చోరీ చేసిన నిందితులను పట్టుకున్న ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డిని, కానిస్టేబుల్స్ శ్రీనాథ్, శ్రీనివాస్‌ను సీఐ శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఎస్ఐ శ్రీకాంత్ ఉన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌ల తనిఖీ

నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆసుపత్రులు సీజ్

ఎల్లారెడ్డిపేట జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలుచోట్ల ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లు, మెడికల్ షాపుల్లో గురువారం అధికారులు దాడులు నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లిలోని పీఎంపీ క్లినిక్‌లు, మందుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోగులకు ఇంజక్షన్లు, స్టెరాయిడ్స్, కాలం చెల్లిన మందులను విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడ్డాయి. వాటిని స్వాధీనపరచుకొని గొల్లపల్లికి చెందిన పీఎంపీ కొండ అంజనేయులును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండల కేంద్రం లోని పీఎంపీ నాగరాజు అందుబాటులో లేకపోవడంతో క్లినిక్‌ను సీజ్ చేశారు. తహసీల్దార్ రామచంద్రం, సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్, మండల వైద్యాధికారి సారియా అంజుమ్ పాల్గొన్నారు.

- వీర్నపల్లి: మండల కేంద్రంతో పాటు గర్జనపల్లి, రంగరాపేట గ్రామాల్లో పోలీస్, రెవెన్యూ వైద్యాధికారులు ఆర్ఎంపీ క్లినిక్‌లపై, మెడికల్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించని క్లినిక్, మెడికల్ షాపులు నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు తాళాలు వేసి పరారయ్యారు. కొన్ని చోట్ల అధికారుల దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపుల్లో అమ్ముతున్న స్టెరాయిడ్స్ యాంటీబయోటిక్, ఫ్లూయిడ్స్‌ను అధికారులు సీజ్ చేశారు. మండల కేంద్రంలో ఆర్ఎంపీలు ఆసుపత్రి మాదిరిగా బెడ్‌లు వేసి వైద్యం అందించడంతో గదులకు సీజ్ చేసి తాళాలు వేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మణికంఠ క్లినిక్‌ను సీజ్ చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సరియా అంజూమ్ తెలిపారు.
- గంభీరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో మెడికల్ ఆర్ఎంపీ. పీఎంపీ క్లీనిక్‌లపై రెవెన్యూ, ప్రభుత్వ వైద్యాధికారులు గురువారం రాత్రి ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. గంభీరావుపేటలో రెండు, దమ్మన్నపేటలో ఒకటి, లింగన్నపేటలో ఒకటి మెడికల్ క్లినిక్‌లపై సోదాలు చేసి మందులను పరిశీలించారు. తనిఖీల్లో తహసీల్దార్ భూపతి, ఎస్ఐ శ్రీకాంత్, వైద్యాధికారి వేణుగోపాల్ ఉన్నారు.



చందుర్తిలో మెడికల్ షాప్ తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాస్

- ఇల్లంతకుంట: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండలకేంద్రంలో నడుస్తున్న మూడు ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేసినట్లు వైద్యాధికారిణి శరణ్య తెలిపారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు గురువారం తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తనిఖీలలో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, తహసీల్దార్ ఫారూఖ్, ఎస్సై శ్రీకాంత్‌గౌడ్, వైద్యాధికారిణి జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.
- చందుర్తి: మండల కేంద్రంతో పాటు నర్సింగాపూర్, జోగాపూర్, కిష్టంపేట, రామన్నపేట, మల్యాల గ్రామాల్లోని ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లతో పాటు మెడికల్ షాప్‌లపై వైద్య, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారుల బృందాలు గురువారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లు, మెడికల్ షాపుల సీజ్ చేశారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, మండల వైద్యాధికారి వేదాచారి, తహసీల్దార్ శ్రీనివాస్, చందుర్తి, సిరిసిల్ల ఎస్సైలు అంజయ్య, కిరణ్ పాల్గొన్నారు.

నేడు రుద్రవరంలో తెప్పల పోటీలు

● హాజరుకానున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలోని మిడ్‌మానేరు బ్యాక్ వాటర్‌లో నిర్వహించే తెప్పల పోటీలకు సర్వం సిద్ధం అయింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్స్య కార్మికులు ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే వేములవాడ పట్టణం, రుద్రవరం, అనుపురం, నాంపల్లి, చింతలఠాణ, పాత చీర్లవంచ, సంకెపల్లి, విలసాగర్ గ్రామాలకు చెందిన మత్స్య కార్మిక యువకులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు పాత రుద్రవరం గ్రామంలోని వాటర్ గ్రిడ్ సమీపంలో తెప్పల పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదగా గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తారు.

రూ.7,300 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7,300 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు ఏడుగురు రైతులు 71క్వింటాళ్ల విడి పత్తి, ఇద్దరు రైతులు మూడు క్వింటాళ్ల గోనె సంచుల్లో అమ్మకానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 7,300, కనిష్ఠ ధర 6,400 రూపాయలు చెల్లించి పత్తి కొనుగోలు చేశారు.

జాతీయ పురస్కారానికి ఎంపిక


రవళి

వెల్గటూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన బావండ్లపెల్లి రవళి అనే యువతి జాతీయ పురస్కారానికి ఎంపి కయ్యారు. శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న విజయవాడలో జరిగే కార్యక్రమంలో రవళికి పురస్కారం అందించనున్నారు.

అందని రక్షిత నీరు

● మిషన్ భగీరథ మోటార్లకు తరచూ మరమ్మతులు
● గ్రామాల్లో ఇబ్బందులు
● సరిపడా తాగు నీరందక తప్పని తిప్పలు



పట్టణంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

జిల్లా అంతటికి తాగు నీరు

డబ్బాలో నిర్మించిన వాటర్ గ్రిడ్ నుంచి జిల్లా అంతటికి తాగునీటి సరఫరా అవుతుంది. ఇందులో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీలతో పాటు జిల్లాలోని 343 గ్రామాల ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటిని అందిస్తున్నారు. ఇక్కడ చిన్న మరమ్మతు ఏర్పడినా జిల్లా అంతటికి తాగు నీరు అందడం ఇబ్బందిగా మారుతుంది. ప్రస్తుతానికి పాత మంచి నీటి పథకాల్లో నీరు అందుబాటులో ఉండటంతో సరఫరాకు ఇబ్బంది లేదు. వేసవి సమీపిస్తున్నందున్న భగీరథ నీరు రాకపోతే కష్టాలు తప్పవని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి తాగునీటి కష్టాలు లేకుండా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



మెట్‌పల్లిలోని పంప్‌హౌస్

మెట్‌పల్లిటౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్య నిత్యం వెంటాడుతూనే ఉంది. జగిత్యాల జిల్లాలోని ప్రతీ పల్లెకు తాగు నీరందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టింది. జగిత్యాల జిల్లా అంతటికి తాగు నీరు అందించేందుకు ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామ శివారులో బీఆర్ఎస్ ప్రభుత్వం వాటర్ గ్రీడ్ నిర్మాణం చేపట్టింది. ఇంత వరకు బాగానే ఉన్నా నీరు అందించడంలో అధికార యంత్రంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

గతంలో కూడ భగీరథ నీరు సక్రమంగా రాగ ప్రజలు ఇబ్బందులు ఎదురయ్యాయి. నిటీ సరఫరా సక్రమంగా లేక పలుమార్లు ప్రజలు ఆందోళనలు కూడా చేసిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు సమస్య పరిష్కరిస్తున్నా మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉంది. డబ్బ నుంచి వివిధ గ్రామాలకు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ప్రధాన పైప్ లైన్‌లు నిత్యం పగలడంతో ఈ సమస్య ఎదురవుతోంది. ఇలా వాటర్ గ్రీడ్ నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మక్కపేట వద్ద రెండు చోట్ల పైపులు పలుమార్లు పగిలి ఇబ్బందులు ఎదురయ్యాయి. అదే విధంగా మెట్‌పల్లి పట్టణ శివారులోని వెంకట్రావ్‌పేట గ్రామం వద్ద రెండు చోట్ల నిత్యం మెయిన్ పైపులు పగులుతూనే ఉన్నాయి. ప్రారంభంలోనే పైపులు పగలడంతో అన్ని గ్రామాలకు నీటి సరఫరా మూడు రోజుల పాటు నిలిచిపోయిన సందర్భాలున్నాయి. కోట్ల నిధులతో నిర్మించిన ప్రాజెక్ట్ నాణ్యతా లోపం కారణంగా మరమ్మతులు గురవుతుండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతుల్లో జాప్యం

డబ్బ వాటర్ గ్రిడ్ వద్ద ఏర్పాటు చేసిన మూడు పంపు మోటార్లు కొన్ని రోజులుగా మరమ్మతులకు నోచుకోవడంతో తాగు నీరు సరఫరా కావడం లేదు. ఒక్కో పంపు మోటారు 403 హెచ్‌పి సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇందులో మూడు చెడిపోగా ప్రస్తుతం రెండు మోటార్లు మాత్రమే రన్నింగ్‌లో ఉన్నాయి. ప్రతీ రోజు జిల్లా అంతటికీ 90 ఎంఎల్‌డి(మిలియన్ లీటర్స్ పర్ డే) నీరు అవసరం ఉండగా ప్రస్తుతం 65 ఎంఎల్‌డి నీరు మాత్రమే సప్లై చేస్తున్నారు. దీంతో ప్రజలకు సరిపడా తాగు నీరు అందడం లేదు. కాగ చెడిపోయిన పంపులను మరమ్మతుల నిమిత్తం హైదారాబాద్‌కు తరలించారు. ఇందులో ఒక పంపు మోటారు రిపేర్ పూర్తి అయ్యిందని రెండు రోజుల్లో బిగించనున్నట్లు అధికారులు తెలిపారు.


డబ్బ గ్రామ శివారులో వాటర్ గ్రిడ్

రేపు నవోదయ ప్రవేశపరీక్ష

● ఉమ్మడి జిల్లాలో 34 కేంద్రాలు ఏర్పాటు
● హాజరు కానున్న 6,806 మంది విద్యార్థులు

చొప్పదండి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి శనివారం నిర్వహించే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. నవోదయ విద్యాలయంలో ప్రవేశపరీక్ష నిర్వహణపై గురువారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. 6,806 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో కరీంనగర్ జిల్లాలో 2,105 మంది విద్యార్థులు, జగిత్యాల జిల్లాలో 2,229 మంది, పెద్దపల్లి జిల్లాలో 1,028 మంది, సిరిసిల్ల జిల్లాలో 954 మంది, సిద్దిపేట జిల్లాలో 264 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 115 మంది, హనుమకొండ జిల్లాలో 111 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఈవో అశోక్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్ల వైద్య ఖర్చులపై ఉత్తర్వులు

జగిత్యాల అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రభుత్వం నుంచి వైద్య ఖర్చులు పొందడానికి వివరణాత్మక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని పెన్షనర్స్ అసోసిషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్లు ఆరోగ్య బీమా తీసుకుని వైద్య ఖర్చులను ఆ సంస్థ నుంచి పొంది తిరిగి ప్రభుత్వం నుంచి మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ పొందవచ్చునా అనే దానిపై స్పష్టత కోసం తమ అసోసియేషన్ సమర్పించిన వినతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టత ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు ఆరోగ్య బీమా తీసుకుంటే ఆ సంస్థ నుంచి డబ్బులు పొంది ప్రభుత్వం నుంచి తిరిగి రీయింబర్స్‌మెంట్ పొందవచ్చునని, అయితే మొత్తం అయిన ఖర్చులు మించకూడదన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం కరీంనగర్ వారిచే ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణకు ఉమ్మడి జిల్లాకు చెందిన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ డైరెక్టర్ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 20నుంచి ఫిబ్రవరి9 వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా50వేల రూపాయలలోపు, పట్టణాల్లో 2లక్షల రూపాయలలోపు ఉండాలన్నారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్ 080-2268686లో లేదా బీసీ స్టడీసర్కిల్, కరీంనగర్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

రమణీయం రామలింగేశ్వరుడి రథోత్సవం

● రథం లాగడానికి పోటీపడిన భక్తులు ● తలపై గండదీపంతో ప్రదక్షిణలు


స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగమరెడ్డిపల్లె గ్రామంలో రామలింగేశ్వరుడి రథోత్సవం రమణీయంగా జరిగింది. గ్రామంలోని రామలింగేశ్వర స్వామి మహోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం నిర్వహించారు. ఆలయం చుట్టూ రథం తిరగడం ఆనవాయితీ కాగా రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. తలపై గండదీపం పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్కింగ్ దూరంగా ఏర్పాటు చేయడంపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు.

దర్శించుకున్న ప్రముఖులు

రామలింగేశ్వర స్వామి ఉత్సవాలల్లో భాగంగా జరిగిన రథోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొని మొక్కులు తీర్చుకోగా, ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్యమహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు రాఘవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహ్మారెడ్డి నాయకులు వినయ్‌కుమార్, పసుల వెంకటి, ఉడుతల వెంకన్న, కేవీఎన్‌రెడ్డి, తూముకుంట శ్రీలత, తూముకుంట రాజేందర్‌రెడ్డి దర్శించుకున్నారు.


రథం లాగుతున్న భక్తులు

స్టడీ టూర్‌కు గొల్లపల్లి ఏఎంసీ పాలకవర్గం


స్టడీ టూర్‌కు బయలుదేరుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు

గొల్లపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం స్టడీ టూర్‌కు బయలు దేరారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డితో పాటు మార్కెట్ డైరెక్టర్లు, కార్యాలయం సిబ్బంది స్టడీ టూర్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో మార్కెట్ కార్యదర్శి ఫైజోద్దీన్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. తిరుపతి, ఖమ్మంతో పాటు తమిళనాడులోని మరో పెద్ద వ్యవసాయ మార్కెట్ యార్డులను సందర్శించేందుకు వెళ్తున్నట్లు చైర్మన్ సంతోష్ తెలిపారు. ఆయా మార్కెట్ యార్డుల్లో రైతులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను, మార్కెట్ యార్డుల నిర్వహణ, రైతుల సంక్షేమం, వారి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ట్రైనీ ఐపీఎస్ వసుంధరయాదవ్


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ట్రైనీ ఐపీఎస్

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ట్రైనీ ఐపీఎస్ వసుంధరయాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్ ఐదు జిల్లాల కరీంనగర్ జోన్‌స్థాయి పోలీసు జట్ల ఎంపిక పోటీలను మహిళలు, పురుషుల విభాగాల్లో నిర్వహించారు. ఈ పోటీలకు జోన్‌లోని ఐదు జిల్లాల నుంచి 400మంది క్రీడాకారులు హాజరయ్యారు. కబడ్డీ క్రీడాకారులను ఆమె పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో కరీంనగర్ జోన్ జట్లు విజయ కేతనం ఎగుర వేయాలన్నారు. కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి పోలీసు క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏసీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగులకు క్రీడలు ఆటవిడుపుగా పనిచేస్తాయన్నారు. అనంతరం క్రీడాకారులకు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్ తదితర క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల నిర్వహణలో ఆర్ఐలు కుమారస్వామి, జానీమియ, సీఐ సంతోష్, ఆర్ఎస్ఐలు రాజు, మహేశ్, లేక్ పీఎస్ రాజు, డీవైఎస్‌వో శ్రీనివాస్, వివిధ జిల్లాల క్రీడా సంఘాల ప్రధాన కార్యదర్శులు మహేందర్‌రావు, గిన్నె లక్ష్మన్, మల్లేశ్, ప్రతినిధులు సిహెచ్ సంపత్‌రావు, వి సూర్యప్రకాశ్, కట్ట సంతోష్ పాల్గొన్నారు.


కబడ్డీ ఆడుతున్న పోలీసు క్రీడాకారులు

రాజన్నకు భక్తుల మొక్కులు


వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులు


కొండగట్టులో కుటుంబ సభ్యులతో నటి అనిత

వేములవాడ కల్చరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారికి గురువారం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని వరుస సెలవుల నేపథ్యంలో గురువారం రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి మరింత పెరిగింది. భక్తులు తెల్లవారుజామునే ఆలయ కల్యాణకట్టలతో తలనీలాలు సమర్పించుకుని, ధర్మగుండంలో పవిత్ర స్నానాలను ఆచరించారు. క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు పార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ అమ్మవారికి పట్నం వేసి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అంజన్న సన్నిధిలో బుల్లితెర నటి

మల్యాల: కొండగట్టు అంజనేయస్వామిని గురువారం బుల్లితెర నటి కోమాకుల అనిత దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. నా పేరు మీనాక్షి, మనసిచ్చి చూడు, ముత్యాల ముగ్గు సీరియల్‌లలో నటించినట్లు ఈ సందర్భంగా అనిత తెలిపారు. వీటితో పాటు ప్రస్తుతం గుండమ్మ గారి కథ సీరియల్‌లో విలన్‌గా కూడా కనిపిస్తున్నానని అన్నారు. ఆలయ అధికారులు వారి వెంట ఉన్నారు

వైభవంగా తిరుపావడోత్సవం

కోరుట్ల: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో గురువారం వైభవంగా తిరుపావడోత్సవం నిర్వహించారు. దేవాలయంలో వేదపండితుడు బీర్నంది నర్సింహాచారి మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. పులిహోర ప్రసాదంతో ప్రత్యేక పూజలు జరిపారు. ఈవో విక్రం, సిబ్బంది, ఆండాల్ గోష్ఠి సభ్యులు పాల్గొన్నారు.


కోరుట్ల వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నపూజ


పూజలో పాల్గొన్న భక్తులు

ఎస్‌యూలో అంతర్గత బదిలీలు

గణేశ్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులను అంతర్గత బదిలీలు చేస్తూ వీసీ యు ఉమేష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న డాక్టర్ హరికాంత్‌ను వీసీకి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా నియా మకం చేశారు. ఉర్దూ విభాగంలో పనిచేస్తున్న హుమేరా తస్లీమ్‌ను శాతవాహన ఎస్టేట్ ఆఫీసర్‌గా, డాక్టర్ మహమ్మద్ జాఫర్‌ను డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌కి డైరెక్టర్‌గా, డాక్టర్ అబ్రారుల్ బకీని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా, డాక్టర్ మనోహర్‌ను చీఫ్ వార్డెన్‌గా, మేనేజ్‌మెంట్ విభాగానికి బీఓఎస్‌గా, డాక్టర్ సరసిజను అకా డమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా, చైర్మన్ బీవోఎస్ కెమిస్ట్రీగా నియమించారు. డాక్టర్ శ్రీరంగ ప్రసాద్‌ను బిజినెస్ మేనేజ్‌మెంట్ శాఖ అధిపతిగా, డాక్టర్ శ్రీవాణిని, ఎకనామిక్స్ శాఖ అధిపతిగా, విజయ ప్రకాష్‌ను ప్రజా సంబం ధాల అధికారిగా, ఇన్‌చార్జి ఆంగ్లశాఖాధిపతిగా నియమించారు. డాక్టర్ జోసెఫ్ రాజును ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌చార్జి శాఖ అధిపతి గా, డాక్టర్ ప్రసాద్‌ను మ్యాథమెటిక్స్ ఇన్‌చార్జి శాఖ అధిపతిగా, డాక్టర్ ఎస్ కిరణ్‌ను వృక్షశాస్త్ర అధిపతిగా, డాక్టర్ అర్జున్‌ను కంప్యూటర్ సైన్స్ శాఖ అధిపతిగా నియామకం చేశారు. డాక్టర్ తిరుపతిని కోఆర్డినేటర్ కాన్ఫిడెన్షియల్ సెక్షన్ విభాగంలో, డాక్టర్ మనోజ్ కుమార్‌ను యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా నియామక పత్రాలు అందించారు. అధ్యాపకేతర సిబ్బంది సంతోష్ కుమా ర్‌ను వీసీ వ్యక్తిగత కార్యదర్శిగా, మారుతిని వీసీ వ్యక్తిగత సహాయకులుగా, శ్రీకాంత్‌ను రిజిస్ట్రార్ వ్యక్తిగత సహాయకులుగా నియామకం చేశారు. నూతనంగా నియామకమైన సంచాలకులు, విభాగాధిపతులు విశ్వవిద్యాలయ ఉపకులపతికి, రిజిస్ట్రార్‌కు ధన్యవాదాలు తెలిపారు.


డాక్టర్ హరికాంత్‌కు ఓఎస్డీగా నియామక పత్రం అందిస్తున్న ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్

నియామకం


రంజిత్‌కు నియామక పత్రం అందిస్తున్న రాష్ట్ర నాయకులు

కథలాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా పోసానిపేటకు చెందిన ఆకుల రంజిత్‌ను నియమిస్తూ గురువారం రాష్ట్ర కార్యదర్శి రెండ్ల లచ్చయ్య ఉత్తర్వులు జారీ చేశారు ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. రంజిత్ మాట్లాడుతూ కొంరంభీం, అంబేద్కర్, అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యవర్గం

మెట్‌పల్లి టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్‌పల్లి పట్టణ నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా డాక్టర్ గంగాసాగర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పి. రవి, కోశాధికారిగా డాక్టర్ నిర్మల్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా డాక్టర్ అమరేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ రమేష్ రెడ్డి, ఐఎంఏ మహిళ ప్రతినిధిగా డాక్టర్ రాజలక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలుగా డాక్టర్ జాకబ్ కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా వైద్యులు రాజేశ్వర్, సాయికృష్ణ, సాగర్ పటేల్, సదానందంలకు ఎన్నుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ప్రోత్సాహకం

జగిత్యాల అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అధిక మార్కులు సాధించిన గౌడ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు గౌడ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దుర్గపు రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ స్థానం వచ్చిన వారికి 5116, ద్వితీయ స్థానం వచ్చిన వారికి 3116, తృతీయ స్థానం 2116ల పారితోషికం అందజేయనున్నట్లు తెలిపారు.

క్రీడలతో శారీరక దృఢత్వం పెంపొందుతుంది

ఎస్పీ అశోక్ కుమార్

ఘనంగా ప్రారంభమైన పోలీస్ వార్షిక క్రీడలు

పోటీలను ప్రారంభించిన ఎస్పీ


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) :క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందుతుందని ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీస్ అధికారులు, సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపడం కోసం నిర్వహిస్తున్న పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025ను గురువారం ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించగా ఎస్పీ క్రీడా జ్యోతి వెలిగించి వాలీబాల్, రన్నింగ్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుంచి రిలీఫ్ అవడానికి ఉపయోగపడుతాయన్నారు. క్రీడలతో పోటీతత్వం పెంపొందడంతో పాటు ప్రతిభను తెలియజేస్తుందన్నారు. గెలుపోటములు సహజమైనప్పటికీ ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొని తమ క్రీడా స్ఫూర్తి చాటుకోవాలని పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న స్పోర్ట్స్ మీట్‌లో మొదటి రోజు వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్, క్యారం, చెస్ పోటీల్లో పలువురు తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్‌రావు, డీ ఎస్పీలు రఘు చందర్, రాములు రంగారెడ్డి, ఏవో శశికళ, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరీఫ్‌అలీ ఖాన్, రఫీఖాన్ సీఐలు వేణుగోపాల్, రాంనర్సింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, రవి, కృష్ణారెడ్డి, సురేష్, ఆర్ఐలు కిరణ్ కుమార్, వేణు, రామకృష్ణ ఉన్నారు.

క్షేత్రస్థాయిలో రేషన్ కార్డుల సర్వే జరపాలి

డీఆర్‌డీవో పీడీ రఘువరన్

మెట్‌పల్లి రూరల్, జనవరి, 16 (ఆంధ్రజ్యోతి) : కుల గణన సర్వే ఆధారంగా ప్రభుత్వం అందించిన జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో రేషన్ కార్డుల సర్వే జరపాలని డీఆర్డీవో పీడీ రఘువరన్ సూచించారు. గురువారం మండలంలోని వెల్లుల్ల, బండలింగాపూర్ గ్రామాల్లో చేస్తున్న రేషన్ కార్డుల సర్వే, నర్సరీని ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. గ్రామంలోని సిబ్బంది చేస్తున్న సర్వేను పరిశీలించి సేకరిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులేని కుటుంబాల జాబితా జిల్లా యంత్రాంగం పంపించిందన్నారు. జాబితా ప్రకారం ఇంటింటికి వెళ్లి వారి వివ రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ముసాయిదా జాబితాను గ్రామసభలో ప్రదర్శించి చదివి వినిపించిన తరువాత ఆమోదిస్తామన్నారు. అర్హత కలిగిన వ్యక్తి ఒక్క ఆహార భద్రత కార్డులో ఉండేలా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు పొందేలా సర్వే చే యాలని పలు సుచనలు చేశారు. నర్సరీలో ప్రజలకు ఉపయోగ పడే మొక్కలను పెంచాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నారాయణ, భూమేశ్వర్, కారోబార్లు పాల్గొన్నారు.


వెల్లుల్లలోని రేషన్‌కార్డుల సర్వేను పరిశీలిస్తున్న పీడీ రఘువరన్

ప్రభుత్వ పథకాల ఎంపిక సర్వే సక్రమంగా నిర్వహించాలి

ఇబ్రహీంపట్నం : ప్రభుత్వ పథకాల ఎంపిక సర్వేను సక్రమంగా నిర్వహించాలని డీఆర్డీవో పీడీ, మండల ప్రత్యేకాధికారి రఘువరన్ సర్వే బృందానికి సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం, వర్షకొండ గ్రామాలలో అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించారు. సర్వే చేస్తున్న వివరాలను బృందాన్ని అడిగి తెలుసుకు న్నారు. మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించి మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు చనిపోకుండా నీటిని వెంటది వెంట అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

మందుల కొరత లేకుండా..

(5వ పేజీ తరువాయి)

అదేవిధంగా కొందరు డాక్టర్లు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులు కాకుండా తమకు అనుకూలమైన మెడికల్ షాపుల్లో దొరికే మందులను రాసి ఇస్తుంటారు. ఇలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టనున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న జనరిక్ రకాలను మాత్రమే వైద్యులు చీటిలో రాసి ఇచ్చేలా చూడాల్సి ఉంటుంది. దీంతో పాటు ఎప్ప టికప్పుడు రాష్ట్ర డ్రగ్స్ స్టోర్స్‌కు ఇండెంట్ పెట్టి సీజన్, అవసరాలకు అనుగుణంగా మందులు తెప్పించుకోవాల్సి ఉంటుంది.

● ఈ - ఔషధి కార్యక్రమంపై..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ దృష్టి సారించింది. ఇటీవల జిల్లాలోని వైద్యాధికారులు, ఫార్మాసిస్టులు, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌తో ఈ- ఔషధి కార్యక్రమంపై శిక్షణ, అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రాథమిక ఆరో గ్య కేంద్రాలకు మందులు సరఫరా చేసేందుకు కనీసం మూడు నెలల ముందు సెంట్రల్ మెడికల్ స్టోర్‌కు ఇండెంట్ పంపాలని నిర్ణయించారు. పీహెచ్‌సీల్లో సుమారు వంద రకాల మందులు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రోగులకు ఇచ్చే ప్రతీఒక్క మందు ఈ-ఔషధ్‌లో నమోదు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

● సమన్వయంతో మెరుగైన సేవలు..

డాక్టర్ ప్రమోద్ కుమార్, డీఎంహెచ్‌వో



సమన్వయంతో మెరుగైన సేవలు అందించే అవకాశాలున్నాయి. జిల్లాలోని వైద్యాధికారులు సమన్వయంగా వ్యవహరించి మందుల కొరత, సరఫరాపై చర్చించుకుని పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు అధికంగా నిల్వ ఉన్న చోటు నుంచి కొరత ఉన్న చోటుకు మందులు సరఫరా చేసే వీలుంటుంది.

రాజన్న ఆలయానికి విరాళం

పెగడపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి మాదారపు ప్రశాంత్ రావు-వాణి దంపతులు రూ. 10 వేలు గురువారం విరాళం అందజేశారు. ఆలయ ముఖద్వారం రాజగోపురం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేయగా నిర్మాణ పనుల్లో భాగంగా విగ్రహాల ఏర్పాటుకు గాను నిధులు సేకరిస్తుండగా ప్రశాంత్ రావు కుటుంబ సభ్యులు 10 వేలు ఆలయకమిటీ చైర్మన్‌కు ఒరుగల శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు, అర్చకులు గుండి శ్రీనివాస్ శర్మ తదితరులు ఉన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

పెగడపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందిం చాలని పెగడపల్లి ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని లింగాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, చిన్నారుల హాజరు, పౌష్టికాహారం పంపిణీ తీరును పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు సుహాసిని, రూప తదితరులు ఉన్నారు.

సఖీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా సఖీ కేంద్ర అధికారి శారద

కథలాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో సఖీ కేంద్రం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సఖీ కేంద్రం అధికారిణి శారద కోరారు. గురువారం మండలంలోని దూలూరులో మహిళలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. గృహహింస, పనిచేసే చోట లైంగిక వేధింపులు, ఆడపిల్లల విక్రయాలు, రవాణా నివారణ, హింసల నుంచి రక్షణ కల్పించనున్నట్టు చెప్పారు. ఒకే గొడుగు కింద 5 రకాల సేవలను 24 గంటల పాటు అందించున్నామని పేర్కొన్నారు. తేజస్ సంస్థ సహకారంతో ఈ సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. 181, 1098, 14567 వంటి హెల్ప్ లైన్ నంబర్లకు ఫోన్ చేసి సేవలను పొందవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ విజయనిర్మల, పంచాయతీ కార్యదర్శి వైభవ్, సామాజిక సేవకులు కుంభం మహేశ్, కారోబార్ దయ్య వినోద్, వీవోఏ స్వప్న, ఇప్ప అనిల్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.


దూలూరులో అవగాహన కల్పిస్తున్న అధికారి

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

మల్యాల, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ఆరు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో మల్యాల ఎంకేఆర్ లేజెండ్స్ విన్నర్ ట్రోఫీ గెలుచుకుంది. రన్నర్‌గా కొండగట్టుకు చెందిన ఎస్‌వీఆర్ జట్టు నిలువగా ఎస్సై ఏ.నరేశ్‌కుమార్ ట్రోఫీలు అందజేశారు. మల్యాలకు చెందిన ఒడ్డెపల్లి అనురాధ పేరుమీద స్మారక టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. గురువారంతో టోర్నమెంట్ ముగిసింది. పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొనగా ఈ టోర్నీకి స్పాన్సర్‌గా ఒడ్డెపల్లి శ్రీనివాస్, శశాంక్ వ్యవహరించారు. ఈ ముగింపు కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, క్రికెట్ జట్లు పాల్గొన్నాయి.


విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎస్సై నరేశ్‌కుమార్

మురికి కాలువలు నిర్మించాలని వినతి

రాయికల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మా కాలనీలో మురికి కాలువలతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ రాయికల్ పట్టణంలోని 1వ వార్డు ప్రజలు గురువారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్‌కు వినతి పత్రం సమర్పించారు. కాలనీలో మురికి కాలువలు లేక రోడ్లపై నీరు ప్రవహించి అనారోగ్యాలకు గురవుతున్నామని, వీధి దీపాలు లేక చీకట్లో మగ్గాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మొగిలి, రమ, దయాకర్, రాజశేఖర్, వెంకటి, హరీష్, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారుల ఇంటింటి సర్వే

మల్యాల, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, కొత్త రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అధికారులు ఇంటింటా సర్వే గురువారం ప్రారంభించారు. ఈ నెల 20వ వరకు సాగే సర్వే వివరాల అర్హుల జాబితాను 21 నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించబడుతాయని ఎంపీడీవో స్వాతి తెలిపారు. సర్వే కోసం గ్రామాల్లో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు

పెగడపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా పలు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని పెగడపల్లి ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు , కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు లబ్ధిదారుల ఎంపికకు గాను ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభల నిర్వహణ, అనుసరించాల్సిన వ్యూహాలు, విధి విధానాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీవో మహేందర్, మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలో అధికారులు నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను గురువారం ఎంపీడీవో స్వరూప పరిశీలించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపీడీవో వెంట గ్రామ కార్యదర్శి ఎల్. వంశీవర్ధన్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

●మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే బుధవారం ముగిసింది. మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో సర్వేయర్లు ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తుల ఆదారంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజాపాలనలో ప్రజల నుంచి వచ్చిన రేషన్‌కార్డుల సర్వేను సంబంధిత అధికారులు గురువారం ప్రారంభించారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో 845 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో ఇ. స్వరూప తెలిపారు.

కళా ప్రదర్శన ద్వారా అవగాహన

జగిత్యాలరూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ, హెల్మెట్ ఆవశ్యకతపై తెలంగాణ సాంస్కృతిక కళాకారు లు ఆటపాటలతో కళాప్రదర్శన ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీటీవో శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ఈకార్య క్రమంలో ఎంవీఐ రామారావు అభిలాష్, ఆర్టీసీ డీఎం సునీత, సాంస్కృతిక కళాకారులు రాగుల పరశురాంగౌడ్, మహిపాల్, పలిగిరి రాజేందర్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మల్లాపూర్, జనవరి, 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణరావు పరామర్శించారు. గురువారం సాతారం, మల్లాపూర్, ముత్యంపేట గ్రామాల్లో పర్యటించి వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాల సభ్యులను పర్మామర్శించి భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో పుంద్ర శ్రీని వాస్, అంతడుపుల నర్సయ్య, పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ లత

కోరుట్ల రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : రేషన్ కార్డు, రైతు భరోసాపై నిర్వహిస్తున్న సర్వేను సక్రమంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లత సర్వే బృదంకు సూచించారు. గురువారం మండలంలోని సంగెం గ్రామంలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న సర్వేను ఆమె పరిశీలించారు. సర్వే చేస్తున్న బృంద నమోదు చేస్తున్న వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన పారద ర్శకతలతో నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఎంపీడీవో రామకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేంధర్ రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

కథలాపూర్ : ప్రభుత్వం సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించాలని నిర్ణయించిన నేపథ్యంలో మండలంలోని దుంపెటలో కొనసాగుతున్న సర్వేను గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత పరిశీలించారు. రైతు భరోసా కింద అందించే సాయం సాగుకు యోగ్యత లేని భూములకు ఇవ్వవద్దని సర్కారు నిర్ణయించి ఆ భూములను గుర్తించే పనిలో నిమగ్నమైంది. పోసానిపేట, దుంపెట గ్రామాల్లో పలు సర్వే నంబర్లలో ఇండ్లు నిర్మించుకున్నట్టు గుర్తించారు. సర్వే పకడ్బందీగా నిర్వహించి ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి, అడిషనల్ డీఆర్‌డీవో మదన్‌మోహన్, తహసీల్దార్ వినోద్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ నగేశ్, వ్యవసాయాదికారి యోగిత, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, కారోబార్లు అబ్దుల్ ఘనీ, నరేశ్ ఉన్నారు.


సర్వే వివరాలను అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్ లత

వరద కాలువలో మోటార్లు చోరీ

కథలాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం శివారులోని వరద కాలువలో గురువారం తెల్లవారుజామున పలువురు రైతులకు చెందిన మోటర్లు చోరీ జరిగాయి. అటుగా వెళ్తున్న రైతులు బైక్‌పై మోటర్లు తీసుకెళ్తుండగా ముగ్గురిని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఆత్మకూర్, పెగ్గెర్ల, ఊటీపల్లి గ్రామాలకు చెందిన రైతులు గతంలో మోటర్ వైర్లు చోరీకి గురయ్యాయని పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నామని ఎస్సై నవీన్ తెలిపారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని ప్రహ్లాద శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం నుంచి ఆలయంలోని ఉత్సవ మూర్తులను పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, అర్చనలు, పూజలు కార్యక్రమాలను బ్రహ్మశ్రీ గంగాప్రసాద్ దీక్షిత్ యాజ్ఞికంలో నంబి గోపాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఆలయం ప్రధాన పురోహితులు నంబి మనోహర్‌శర్మ చేపట్టారు. అనంతరం పుణ్యాహవాచనం, ధ్వజారోహణం, భేరీ పూజ, దేవతా ఆహ్వానం, వాస్తు క్షేత్రపాలక యోగిని, సర్వతోభద్ర, నవగ్రహ, కర్కరి మంటపం, స్థాపిత దేవతల పూజలు, హోమాది వంటి తదితర కార్యక్రమాలను మంత్రోచ్ఛరణల మధ్య భక్తులచే ఘనంగా చేయించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నంబి రాజేందర్ శర్మ, నంబి శ్రీనివాస్‌శర్మ, అశోక్‌శర్మ, వినయ్‌శర్మ, నర సింహశర్మ, షణ్ముఖశర్మ, శితికంఠశర్మ, నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావడం అదృష్టం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం వెల్గటూర్ శివారులోని పెద్ద వాగు సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి గురుస్వామి పెండ్యాల బాలకష్ణ మంత్రోచ్ఛారణల మధ్య విప్ అడ్లూరి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తాను భూమి పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

వచ్చే ఏడాది ఇక్కడి ఆలయంలోనే అయ్యప్ప స్వామి మాలాధారణ, పడి పూజ తది తర పూజలు జరగాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన ప్రభుత్వ అనుమతికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు శైలేందర్‌రెడ్డి, సుభాష్, పీఏసీఎస్ అధ్యక్షులు గూడ రాంరెడ్డి, రత్నాకర్, నాయకులు పొనుగోటి రాంమోహన్‌రావు, మెరుగు మురళి, ఉదయ్, రామన్న, అయ్యప్ప సేవా సమితి సభ్యులు చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్, రామస్వామి, మనీష్, సతీష్ పాల్గొన్నారు.


ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎండపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముంజంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2012-2013వ పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనం చేసుకున్నారు. విద్యార్థులు తమ పిల్లలతో, ఉపాధ్యాయులతో కలిసి కాసేపు నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

కొడిమ్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలోని ఉన్నరత పాఠశాల మైదానంలో క్రీడల్లో పాల్గొన్న కొడిమ్యాల ఫ్రెండ్స్ ఎలెవన్ క్రికెట్ జట్టు సభ్యులకు కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్‌గౌడ్ 10 వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను సమకూర్చగా గురువారం శంకర్‌గౌడ్ తండ్రి నర్సాగౌడ్ చేతుల మీదుగా క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. క్రీడలపై మక్కువ చూపుతూ ఉన్నతంగా ఎదుగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల విన్నర్స్ పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్. అరవింద్, శరత్, జట్టు కెప్టెన్ బల్కం అనిల్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

చందుర్తి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలంలోని 19 గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం రూ. 95 లక్షల ఎంపీ నిధులు మంజూరయ్యాయని జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని 19 గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగుకాలువల నిర్మాణం కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ నిధులు మంజూరు చేశారన్నారు. నిధుల మంజూరు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, వేములవాడ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.